@netifocusnews @focustv
www.netifocusnews.com
TS-18-0006625
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
COMPLIMENTARY COPY
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | మంగళవారం, 14 నవంబర్ 2023 | పేజీలు: 04

# ఓటంటే ఐదేండ్ల భవిష్యత్తు

## ఎవరికి వేస్తే రాష్ట్రం పదిలమో ఆలోచించాలి





- ఒక్కో పార్టీ వెనక ఎవరున్నారో చూడాలి
- కరెంట్, సాగు,తాగునీటి సమస్యలు పరిష్కరించాం
- పదేళ్లకు ముందు..పదేళ్ల తరవాత తెలంగాణపై ఆలోచించాలి
- నర్సంపేట సభలో సీఎం కేసీఆర్ పిలుపు

నేటి ఫోకస్ న్యూస్, వరంగల్-నవంబర్13:

ఓటును ఆషామాషీగా వేయొద్దని.. అది ప్రజల ఐదేళ్ల భవిష్యత్‌ను నిర్ణయిస్తుందని సీఎం కేసీఆర్ అన్నారు. గతంలో కరెంటు లేక ఇబ్బందులు పడ్డాం. ఎన్నో అవస్థలు పడ్డాయి. ఇవాళ కరెంటు పరిస్థితి ఎలా ఉంది. ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ రాష్ట్రంలో 24 గంటల కరెంటు లేదు. ఒక్క తెలంగాణలోనే ఉన్నదని చెప్పారు. నర్సంపేట నియోజకవర్గంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డిని ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించాలని కోరారు. సభలో సీఎం 'మాట్లాడుతూ.. మీ అందరినీ నేను కోరేది ఒకటి.. మిగతా 2లో..

## సీతారామ ప్రాజెక్ట్ మీముందే ఉంది

- గోదావరి వరదలు రాకుండా కరకట్టలు నిర్మించాం
- వాగులపై హైలెవల్ బ్రిడ్జిలు నిర్మించుకున్నాం
- నియోజకవర్గానికో ఆస్పత్రి నిర్మించుకున్నాం
- గతంలో పాలకులు తెలంగాణను విస్మరించారు
- పాత ఖమ్మం జిల్లాను వజ్రం తునకలా తయారు చేస్తున్నాం
- బిఆర్ఎస్‌తోనే తెలంగాణకు శ్రీరామరక్ష : సీఎం కేసీఆర్

2



## తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం రావాలి

- అప్పుడే సంక్షేమానికి పెద్దపీట..
- బీఆర్ఎస్ దోపిడీపాలనకు చరమగీతం పాడాలి..
- కరెంట్‌పై కావాలనే దుష్ప్రచారం..
- విజయభేరి యాత్రలో రేవంత్ రెడ్డి పిలుపు..

నేటి ఫోకస్ న్యూస్, వికారాబాద్-నవంబర్13:


రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తీసుకురావాలని.. రేవంత్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. చేయూత పేరుతో వృద్దులకు, వికలాంగులకు, చేనేత కార్మికులకు, బీడీ కార్మికులకు, ఒంటరి మహిళలకు.. అర్హులైన వారికి నెలకు రూ.4000 పెన్షన్? ఇస్తామని హామీ ఇచ్చారు. మిగతా 2లో..

## నాంపల్లిలోని బజారఘాట్ ఏరియాలో ఘోర అగ్నిప్రమాదం

- ఈ ప్రమాదంలో 9 మంది దుర్మరణం
- మరో 8మంది తీవ్రంగా గాయపడ్డారు
- చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలింపు..

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్13:

నాంపల్లిలోని బజారఘాట్ ఏరియాలో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సోమవారం ఉదయం 9.30 గంటలకు ఓ అపార్టుమెంటు గ్రౌండ్ ఫ్లోర్‌లో ఒక్కసారిగా చెలరేగిన మంటలు ఐదు అంతస్తులకు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో తొమ్మిది దుర్మరణం పాలయ్యారు. వారిలో కొందరు ఊపిరాడక ప్రాణాలు కోల్పోగా.. మరికొందరు సజీవ మిగతా 2లో..



## దీపావళి సంబరాల్లో అపశృతి

### భార్యను కాపాడబోయి భర్త మృతి

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్13:

దీపావళి సంబరాల్లో అపశృతి చోటు చేసుకుంది. మల్కాజ్‌గిరిలో టపాసులు కాలుస్తుండగ దంపతులు మంటల్లో చిక్కుకున్నారు. భార్య చీరకు నిప్పంటుకోవడంతో ఆమెను కాపాడేందుకు ప్రయత్నించిన భర్త ప్రమాదవశాత్తు మంటల్లో చిక్కుకొని మృతి చెందారు. భార్యకు తీవ్రగాయాలయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులు ఆమెను ఆస్పత్రికి తరలించారు. మల్కాజ్‌గిరి ప్రేమ్ విజయనగర్ కాలనీ వెంకటేశ్వర అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న రాఘవరావు (82) అతని సతీమణి రాఘవమ్మ (79) దీపాలు వెలిగిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు భార్య మిగతా 2లో..

## 17న తెలంగాణకు రాహుల్ గాంధీ

- పాలకుర్తి, వరంగల్, భువనగిరిలో రాహుల్ సభలు
- ఆరు రోజుల పాటు ప్రచారంలో పాల్గోనున్న పలువురు నేతలు..
- ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే కూడా పర్యటించే అవకాశం..

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్13:



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. ఈ నెల 17వ తేదీన రాష్ట్రానికి రానున్నారు. ఇదే రోజున పాలకుర్తి, వరంగల్, భువనగిరిలో రాహుల్ సభలు ఉండనున్నాయి. నేడోరేపో లోగా ప్రియాంక గాంధీ, మిగతా 2లో..



## ఎస్సీ వర్గీకరణ ఆలస్యంలో తొలి ముద్దాయి కాంగ్రెస్సే

- వర్గీకరణపై సరిగ్గా పట్టించుకోని గత ప్రభుత్వాలు
- ఎన్నో కమిటీలు వేసి చేతులు దులుపుకున్నాయి
- బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆరోపణ

వివరాలు 02లో..


## డిసెంబర్ 3న యావత్ తెలంగాణ గులాబీమయం



- అభివృద్ధిని మరింత ముందుకుసాగాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే సాధ్యం..
- ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్న కేసీఆర్‌కే పట్టం..
- గోల్‌మాల్ కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మరు..
- మంత్రి కల్వకుంట్ల తారకరామారావు..

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్13:

డిసెంబర్ 3న యావత్ తెలంగాణ గులాబీమయం కాబోతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. ప్రగతిభవన్‌లో తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మన్ జూలూరి గౌరీ శంకర్ వెలువరించిన 'కాంగ్రెస్ చేసిందేంది' అనే సంకలనాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణలో ముచ్చటగా మూడోసారి గులాబీ జెండా ఎగురబోతున్నదన్నారు. ప్రజలు ఎంత స్థితప్రజ్ఞత కలవారో గతంలో రెండు ఎన్నికల్లో రుజువైందని, కొనసాగుతున్న అభివృద్ధిని మరింత ముందుకుసాగాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే సాధ్యమని ప్రజలకు బాగా తెలుసునన్నారు. కాంగ్రెస్ ఏం చేసిందో.. ఏం చేయగలదో అంతా ప్రజలకు తెలుసునని చెప్పారు. తెలంగాణ ప్రజలను మభ్యపెట్టడం కాంగ్రెస్ వల్ల కాదని.. డిసెంబర్ 3న తెలంగాణ అంతా గులాబీమయం కాబోతున్నదని తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ అంతే తెలంగాణ స్వీయ అస్తిత్వానికి ఆత్మలాంటిదని.. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను మిగతా 2లో..



నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
మంగళవారం, 14 నవంబర్, 2023

## 17న తెలంగాణకు
# రాహుల్ గాంధీ

(మొదటి పేజీ తరువాయి..)

మల్లికార్జున ఖర్గే పర్యటనలు ఖరారు అయ్యే అవకాశం ఉంది. రాష్ట్రంలో వివిధ తేదీల్లో ఆరు రోజుల పాటు ఎన్నికల ప్రచారంలో పాల్గొనున్నారు. . ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్నందున ఆయా రాష్ట్రాల్లో.. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లతో పాటు జాతీయ స్థాయినేతలు ప్రచారాన్ని హెూరెత్తిస్తున్నారు. తెలంగాణ మినహా మిగిలిన 4 రాష్ట్రాల్లో ప్రచారం.. తుది దశకు చేరుకోనుంది. క తెలంగాణలోనూ ప్రచారం చేయడానికి.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ నెల 17వ తేదీన రాష్ట్రానికి రానున్నారు. ఇదే రోజున పాలకుర్తి, వరంగల్, భువనగిరిలో రాహుల్ సభలు ఉండనున్నాయి. రాష్ట్రంలో వివిధ తేదీల్లో ఆరు రోజుల పాటు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ఎన్నికల ప్రచారం కోసం కాంగ్రెస్ పార్టీ రెండు హెలీకాప్టర్‌లను సిద్ధం చేసుకుంది. ఒకే రోజు రాష్ట్రంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే సమావేశాలు ఉండే అవకాశాలున్నాయి. ఇవాళ రేపట్లో ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే పర్యటనలు ఖరారు అయ్యే అవకాశం ఉంది. ప్రతి నియోజకవర్గంలో వీఐపీ పర్యటనలు ఉండేలా కాంగ్రెస్ కసరత్తు చేస్తుంది. ఈ నెల 17వ తేదీ తర్వాత కాంగ్రెస్ ముఖ్యమంత్రులు పర్యటనలు ఉండే అవకాశా లున్నాయి. తెలంగాణపై ఏఐసీసీ పూర్తిస్థాయిలో దృష్టి సారించింది. ఇప్పటికే హైదరాబాద్ వచ్చిన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణు గోపాల్.. రాష్ట్ర రాజకీయాలు, పార్టీ పరిస్థితి, రాష్ట్రంలో జరుగుతున్న ప్రచారం.. నేతల మధ్య అంతరాలు వంటి అంశాలపై ఏఐసీసీ ప్రత్యేక పరిశీలకులతో సమీక్షించారు.రాష్ట్రంలో కేసీఆర్? పాలనపై ప్రజలు విసిగిపోయారని.. కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నారని.. నేతలంతా ఐక్యంగా పనిచేస్తే అధికారంలోకి వచ్చే అవకాశం ఉందని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు జరిగిన ప్రచారం ఒక ఎత్తైతే.. ఇకపై జరిగేది అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రచారాన్ని మరింత సమర్థంగా నిర్వహించేలా ముందుకెళ్లాలని సూచించారు. ఈ నెల 7 నుంచి పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా సుడిగాలి పర్యటన చేస్తున్నారు. ప్రత్యేక హెలికాప్టర్‌లో రోజుకు మూడు నియోజ కవర్గాల్లో ప్రచారం చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యేలపై విమర్శనాస్త్రాలు సంధిస్తూనే బీఆర్?ఎస్? వైఖరిని ఎండగడుతున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులను లక్ష్యంగా.. రేవంత్?రెడ్డి విమర్శలు గుప్పిస్తున్నారు. బీజేపీ తీరుపైన రేవంత్‌రెడ్డి విమర్శనాస్త్రాలు సంధిస్తు న్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏం చేస్తారో వివరిస్తున్నారు. ప్రధానంగా ఆరు గ్యారెంటీలు, డిక్లరేషన్లు వంటి అంశాలను విస్తృతంగా జనంలోకి తీసుకెళ్తున్నారు.

## నాంపల్లిలోని బజారఘాట్ ఏరియాలో
# ఘోర అగ్ని ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)

దహనమయ్యారు. మృతుల్లో నలుగురు మహిళలు, ఒక నాలుగు రోజుల పసికందు ఉన్నారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో మరో 8 మంది తీవ్రంగా గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అపార్టుమెంటు ముందు పార్క్ చేసి ఉన్న ఒక కారు, ఆరు ద్విచక్రవాహనాలు కూడా ఈ ప్రమాదంలో దగ్ధమయ్యాయి. ప్రమాదం జరగగానే స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. ఫైర్ సిబ్బంది నాలుగు ఫైరింజన్‌ల సాయంతో మంటలను ఆర్పేశారు. అపార్టుమెంటులో చిక్కుకున్న 21 మందిని రెస్క్యూ సిబ్బంది సురక్షితంగా బయటికి తీసుకొచ్చారు. అపార్టుమెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఓ గ్యారేజీ ఉన్నదని, ఆ గ్యారేజీలో కారును రిపేర్ చేస్తుండగా మంటలు చెలరేగాయని మధ్యమండల డీసీపీ వేంకటేశ్వర్‌రావు తెలిపారు. గ్యారేజీ సమీపంలో డీజిల్, కెమికల్ డ్రమ్ములకు మంటలు అంటుకుని అపార్టుమెంటు పైఅంతస్థులకు వ్యాపించాయని చెప్పారు. అపార్టుమెంటు మూడు, నాలుగో ఫ్లోర్‌లలో అద్దెకు ఉండే కుటుంబాలు మంటల్లో చిక్కుకున్నాయన్నారు. కాగా, అపార్టుమెంటు ఓనర్ రమేశ్ జైశ్వాల్‌కు కెమికల్ కంపెనీలు ఉన్నాయి. ఈ క్రమంలో అపార్టుమెంటు సెల్లార్‌లో అతను 130 డ్రమ్ముల కెమికల్‌ను నిలువచేశారు. పాస్టిక్ తయారీకి వినియోగించే ఈ కెమికల్ డ్రమ్ముల్లో 30 డ్రమ్ములకు మంటలు అంటుకుని పెద్ద ఎత్తున చెలరేగాయి. ఆలోపే ఘటనా ప్రాంతానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పుతూనే కాలిపోకుండా ఉన్న మిగతా డ్రమ్ములను బయటకు తీసుకొచ్చారు. కాగా, ప్రమాదం అనంతరం ఆపార్టుమెంటు ఓనర్ రమేశ్ జైశ్వాల్ పరారయ్యాడు. పరారీలో ఉన్న అతని కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## దీపావళి సంబరాల్లో
# అపశృతి

(మొదటి పేజీ తరువాయి..)

చీరకు నిప్పంటుకుంది. ప్రమాదం నుంచి భార్యను కాపాడేందుకు ప్రయత్నించిన భర్త మంటల్లో చిక్కుకుపోయి మృతి చెందారు. భార్యకు 80 శాతం గాయాలు కావడంతో చికిత్స కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

## డిసెంబర్ 3న యావత్
# తెలంగాణ గులాబీమయం

(మొదటి పేజీ తరువాయి..)

నెరవేరుస్తున్న కేసీఆర్‌ను ప్రజలు గెలిపించుకుంటారన్నారు. తెలంగాణను ధ్వంసం చేసిందెవరో.. తెలంగాణను పునర్నిర్మిస్తున్నదెవరో తెలంగాణ మట్టికి తెలుసునన్నారు. ఎవరెన్ని టక్కుటమార గజకర్ణ గోకర్ణ విద్యలు ప్రదర్శించినా.. గోల్‌మాల్ కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మరన్నారు. తెలంగాణ కన్నీళ్లను తుడిచి బీడు భూములపై గంగమ్మను ప్రవహింపజేస్తున్న కేసీఆర్‌ను తెలంగాణ గుండెల్లో దాచుకుంటుందన్నారు. తెలంగాణను నిస్తేజంగా మార్చిన కాంగ్రెస్ అసలు రంగు ప్రజలకు తెలుసునన్న కేటీఆర్.. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు పన్నినా 30న బ్యాలెట్ బాక్సుల్లో బీఆర్ఎస్ విజయం పదిలమన్నారు. తెలంగాణను చీకట్లో ముంచిన కాంగ్రెస్‌ను ప్రజలు తిప్పికొడతారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనలో ఎండిన భూములు, రాష్ట్రం నుంచి సంఖ్యల్లో వలసలు కొనసాగాయని.. బీఆర్ఎస్ పాలనలో పసిడి పంటల తెలంగాణ వర్ధిల్లుతోందని చెప్పారు. కాంగ్రెస్ ఏలుబడిలో తెలంగాణ మొత్తం సంక్షోభమేనని.. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ పునర్నిర్మించబడుతూ దేశానికే మోడల్‌గా మారిందని చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ వ్యవహారాన్ని కళ్లకు కట్టినట్లుగా పుస్తకాన్ని వెలువరించిన జూలూరి గౌరీశంకర్‌ను కేటీఆర్ అభినందించారు.

# ఓటంటే ఐదేళ్ల భవిష్యత్



(మొదటి పేజీ తరువాయి..)

ఏదైనా ప్రజాస్వామ్య పరిణితి రావాలంటే.. నేను చెప్పే నాలుగు మాటలను మీ ఊళ్లకు వెళ్లిన తర్వాత నిజానిజాలు తేల్చాలి. అప్పుడు ప్రజలు గెలవడం ప్రారంభమవుతుంది. 30న ఓట్లు పడుతయ్. 3న ఓట్లు లెక్కిస్తరు.. అక్కడికి దుకాణం అయిపోతుందని మీరు అనుకుంటరు. కానీ అక్కడికే అయిపోతు. ఆ తర్వాత తతంగం చాలా ఉంటది. ఎవరైతే నాయకులు నిలబడ్డరో వీళ్ల వెనుక చాలా పెద్ద పార్టీలున్నాయ్. అభ్యర్థి కమిట్‌మెంట్, వారి వెనుక ఉన్న పార్టీ చరిత్రను చూడాలి. వారికి అధికారం ఇస్తే ప్రజలకు ఏం చేస్తారనే విషయాలను గమనించాలి. ప్రజాస్వామ్యం పరిణితి అంటేనే ఇదేనన్నారు. మనల్ని కరువు గురి చేసింది ఇదే కాంగ్రెస్ పార్టీ కదా.. కృష్ణా, గోదావరి రెండు నదులు ఈ రాష్ట్రం నుంచి పారుతుంటే గుక్కెడు నీళ్లియ్యక.. మంచినీళ్లకు, సాగునీటికి సావగొట్టి చావగొట్టిన పార్టీ ఏది తెలంగాణ వచ్చిన నాడు కరెంటు లేదు. చాలా భయంకరమైన పరిస్థితి. సంసారం చక్కదిద్దినట్లు ఒక్కొక్కటి చేసుకుంటూ పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేసింది. మీ అందరికీ మనవి చేస్తున్నా. గతంలో కరెంటు లేకుంటే. ఈ రోజు ఎందుకు ఉన్నది? ఎవరి వల్ల ఉన్నదో ఆలోచన చేయాలి. ఓటు ఆషామాషీగా వేయొద్దు. అంత ఈజీ కాదు. మీ సంవత్సరాల భవిష్యత్‌ను నిర్ణయిస్తుంది. చాలా జాగ్రత్తగా ఓటు వేయాలి. ఒకటి ఒకటి ఎలా చేసుకుంటు వచ్చామో మీ ముందున్నదని అన్నారు.గోదావరి, పాకాల 60 సంవత్సరాల డిమాండ్. ఒక్క సుదర్శన్ రెడ్డి పట్టుబట్టి చేయించిన విషయం నిజం కాదా? మీరు ఆలోచన చేయాలి. గతంలో యాసంగిలో ఎంత పంట పండేది? 30-35వేల ఎకరాలు పారేది కాదు. ఇవాళ 1.30లక్షల ఎకరాలు యాసంగిలో నర్సంపేటలో పంటలు పడుతున్నయ్. ఇది సుదర్శన్‌రెడ్డి చేసిన పుణ్యమే. మీద ప్రభుత్వం ఉన్నా పట్టించుకునే ఎమ్మెల్యే ఉంటే అయితది.. లేకపోతే కాదు. సుదర్శన్ రెడ్డి కన్నా ముందు ఎంత మంది ఎమ్మెల్యేలు నర్సంపేటకు కాలేదు. పెద్దపెద్ద సిపాయిలున్నరు. వారంతా చేయలేకపోరు కానీ, సుదర్శన్‌రెడ్డే ఈ రోజు పాకాల కింద ఆయకట్టు కింద ధోకా లేకుండా చేసింది అవునా కాదా? ఆలోచన చేయాలి. కృష్ణా, గోదావరి రెండు నదుల మధ్య ఉండే తెలంగాణ మంచినీళ్లకు ఎందుకు బాధపడ్డాం ? మేం అధికారంలోకి వచ్చా ఒక్కో సమస్యను పరిష్కరించుకుంటూ వచ్చాం. మిషన్ భగీరథ మొదలుపెడితే క్లియర్‌గా చెప్పాను. ఐదేళ్లలో కంప్లీట్ చేసి మీకు నీళ్లందివ్వకపోతే వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ నిలవడదు.. ఓట్లు అడగమని చెప్పాం' అంటూ గుర్తు చేశారు. రెండు నదులు ఉండగా గత ముఖ్యమంత్రులు మంచినీళ్లు ఎందుకివ్వలేదు. భారతదేశంలో ప్రతి గిరిజన గూడానికి, ప్రతి లంబాడి తండాకు.. నల్లా పెట్టి నీరిచ్చే రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. ఉత్తరప్రదేశ్‌లో గంగానది ఉంటది. ఆ రాష్ట్ర ముఖ్యమంతి లుంగీ వేసుకొని ఊపుకుంటూ ప్రచారం చేయడానికి మన వద్దకు వస్తడు. గంగా నది ఉండే ఉత్తరప్రదేశ్‌లో కూడా ఇవాల్టికి కూడా మంచినీళ్లకు దిక్కులేదు. అనేక నదులుండే రాష్ట్రాల్లోనూ నీళ్లు రావడం లేదు. కమిట్‌మెంట్ ఉంటే.. చేయాలనే పట్టుదల ఉంటే.. ఆడబిడ్డల భుజాలు కాయలు కావొద్దంటూ నీళ్లు వస్తయ్ లేకపోతే రావ్. బీఆర్ఎస్ సీరియస్‌గా తీసుకుంది కాబట్టి.. ఎమ్మెల్యే ఎక్కడికక్కడ పని చేయడంతో నీళ్లు వచ్చాయి. నర్సంపేట బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి పై వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు షర్మిల కక్ష కట్టిందని సీఎం కేసీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. సుదర్శన్ రెడ్డిని ఓడించేందుకు షర్మిల డబ్బు కట్టలు పంపుతుందట మీరు తిప్పికొట్టి పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఈ ఎన్నికల్లో గెలిపించాలి. ప్రజలు పార్టీల చరిత్రలు చూసి ఓటెయ్యండి. ఉన్న తెలంగాణను ఊడగొట్టిన పార్టీ కాంగ్రెస్. ఓటు అంటే ఆశామాషీ కాదు... తలరాతలు మార్చే గీత. పాఖాల ఆయకట్టుకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నీరు అందించారు. గతంలో నర్సంపేటలో ఎవరూ చేయని అభివృద్ధిని పెద్ది సుదర్శన్ రెడ్డి చేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీకి ఎవుసం అంటే తెలియదు కానీ ఆయన కూడా వ్యవసాయం గురించి మాట్లాడుతున్నారు. వరంగల్ వెళ్లాల్సిన మెడికల్ కాలేజీని పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేటకు తీసుకొచ్చారు. తెలంగాణలో అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని కేసీఆర్ పిలుపునిచ్చారు.

# సీతారామ ప్రాజెక్ట్ మీముందే ఉంది

**నేటి ఫోకస్ న్యూస్, కొత్తగూడెం-నవంబర్13:**

గోదావరి వరద ముంపున బారినపడకుండా రూ.వెయ్యికోట్లతో కరకట్టలను నిర్మించనున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించారు. భద్రాచలం, పినపాక, బూర్గం పాడు నియోజకవర్గాల బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ బూర్గంపాడులో జరిగింది. ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొని, మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'సీతారామ ప్రాజెక్టు మీ కండ్ల ముందే జరుగుతున్నది. సీతమ్మ సాగర్ 37 టీఎంసీల నీటి కెపాసిటీతో ఉంటది. గోదావరి నుంచి మన ఇష్టమునన్ని నీళ్లు తీసుకోవచ్చు. పాత ఖమ్మం జిల్లాను వజ్రం తునకలా పాత ఖమ్మం తయారవుతుంది. ఏ పార్టీ వైఖరి ఏంటి.. ఎవరి నీతి ఏంది? ఎవరిని నిలబెడితే ప్రజలం నిలుబడుతాం అని ఆలోచన చేయాలి. భద్రాచలం నియోజకవర్గంలో అనేక వాగులపై ఇబ్బందులుండేవి. గర్భిణులు ప్రసవమైతే.. మంచంలో పెట్టుకొని మైళ్లకొద్దీ ఎత్తుకొని పోయే పరిస్థితి ఉండేది' అన్నారు. ఇవాళ చాలా వాగులపై హైలెవెల్ బ్రిడ్జీలు కట్టుకున్నాం. కేసీఆర్ కిట్, అమ్మఒడి వాహనం వచ్చి ఇంటి వద్ద నుంచి దర్జాగా తీసుకెళ్లి.. ప్రసవం చేయించి ఇంటి వద్ద వదిలిపెడుతున్నది. అమ్మాయి పుడితే రూ.13వేలు, అబ్బాయి పుడితే రూ.12వేలు ఇస్తున్నం. గతంలో మహామహవులు మేధావులు పరిపాలించారు. వారు ఎందుకు ఇవ్వలేదో ఆలోచించాలి. గతంలో చాలా తక్కువ ఏరియాలో వంద పడకల ఆసుపత్రులు ఉండేవి. ఇవాళ బ్రహ్మాండంగా ప్రతి నియోజకవర్గం లో వంద పడకల ఆసుపత్రులు పెట్టుకున్నాం. గతంలో మూడు కిడ్నీ బాధితులకు డయాలసిస్ సెంటర్లు ఉండేవి. ఇవాళ బీఆర్ఎస్ ప్రభుత్వంలో 103 చోట్ల డయాలసిస్ సెంటర్లు పెట్టాం. పెట్టడంతో పాటు కిడ్నీ బాధితులకు పెన్షన్ ఇస్తున్నాం. ఉచిత బస్‌పాస్‌లు సైతం ఇస్తున్నాం. మానవీయ కోణంలో ప్రజల బాధలను దూరం చేయాలని పనులు చేసుకుంటూ ముందుకెళుతున్నాం అన్నారు. ఎలక్షన్లు రాంగనే.. ఆగమైపోతే.. అలవోకగా వేయొద్దు. మనం ఓటు వేయడానికి కారణం ఉండాలి. నిజా నిజాలు తేల్చాలి. ఈ జిల్లాలో కరకటక ధమనులు మొదలయ్యారు ఇద్దరు. బీఆర్ఎస్ పార్టీని అసెంబ్లీ గడప తొక్కనివ్వమని మాట్లాడుతున్నరు. ఇంత అహంకారమా ? బీఆర్ఎస్ అభ్యర్థులను అసెంబ్లీకి ప్రజలైన మీరే కదా? ఒక వ్యక్తి కాదు కదా? ఇలాంటి దుర్మార్గుల అహంకారాన్ని అణచివేయడానికి, అలాంటి వారి తాటతీయాలి. వారికి బుద్ధి చెప్పాలి. నాలుగైదు సమస్యలు వెంకట్రావ్, రేగా కాంతారావు చెప్పారు. నేను మీకు హామీ ఇస్తున్నానన్నారు. గతంలో వరదలు వచ్చినయ్. భద్రాచాలం నేను వచ్చాను.. పరిశీలన చేశాం. 14వేల కుటుంబాలకు ఇంటికి రూ.10వేల చొప్పున ఇచ్చాం. ఎవరైనా నష్టపోయే వారికి ఇండ్లు కట్టించాం. గోదావరి కరకట్టలు రూ.వెయ్యికోట్లతో కట్టాలని రిపోర్ట్ వచ్చింది. నేను స్వయంగా వచ్చి శంకుస్థాపన చేసి వరద నివారణకు చర్యలు తీసుకుంటాం. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే భద్రాద్రి సీతారాములను దర్శించుకొని.. ఒక పూట భద్రాచలంలో, మరొకచోట ఉంటాను. మీ మధ్యనే ఉండి రాష్ట్ర అధికారుల బృందాన్ని తీసుకొని వచ్చి అన్ని సమస్యలు పరిష్కరిస్తాం. రెండు నియోజకవర్గాల్లోని దళితులకు దళితుబంధు ఒకేసారి ఇప్పిస్తా'నన్నారు. ధరణి పోర్టల్‌తో రైతుల భూములను ఎవరూ గోల్‌మాల్ చేయలేరని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ అభ్యర్థులు రేగా కాంతారావు, తెల్లం వెంకట్రావుకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఎన్నికలకు చాలా సమయం ఉన్నది. గ్రామాలు, పట్టణాలకు బస్తీలకు వెళ్లిన తర్వాత పెద్ద మనుషులతో చర్చ పెట్టాలి. నిజానిజాలు తేల్చాలి. వాస్తవాలను గమనించి ముందుకుపోతే మన బతుకులు బాగుపడుతయ్. లేకపోతే దెబ్బతింటాం. బాధలు పడుతాం' అన్నారు. బీఆర్ఎస్ పుట్టుక మీ కండ్లముందే జరిగింది. బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ ప్రజల హక్కులు, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం. కాంగ్రెస్ చరిత్ర మీకు తెలుసు. 120-130 సంవత్సరాల కిందట పుట్టింది. బీఆర్ఎస్ పార్టీ చరిత్ర కూడా మీముందుంది. ఈ పార్టీల వైఖరిపై బాగా చర్చచేయాలని కోరుకుంటున్నా. ఈ ఎన్నిక పినపాక వరకు భద్రాచలం వరకో ఉండదు. ఇక్కడ గెలిచే అభ్యర్థులను బట్టి రాష్ట్రం ప్రభుత్వం ఏర్పడుతుంది. ఆ ప్రభుత్వం సరైన నడక నడిస్తే ప్రజాబాహుల్యానికి మేలు జరుగుతుంది. లేకపోతే నష్టం వచ్చే అవకాశం ఉంటుంది. ఇక్కడ గిరిజనులు విశేషంగా ఉండే ప్రాంతం. గిరిజనులతో పాటు దళిత వర్గాల ప్రజలు ఉన్నరు. వాళ్ల బతుకులు బాగా లేవు. వాళ్లకు భూములు కూడా లేవు. అది వాస్తవం' అన్నారు.

దేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నా.. దళితుల బతుకులు అట్లనే ఎందుకున్నయ్ ? దీనికి బాధ్యులు ఎవరూ ? యుగయుగాలు, తరతరాలుగా అణచివేబడ్డ జాతికి స్వతంతం వచ్చిన తెల్లవారి నుంచే మంచి కార్యక్రమాలు పెట్టి ఉంటే దళితుల బతుకులు ఇలా ఉండేవి కావు. అందు కోసమే తెలంగాణ ప్రభుత్వం దళితబంధు కార్యక్రమాన్ని తీసుకువచ్చింది. తెలంగాణ వచ్చిన నాడు పరిస్థితి ఏంటో మీకు తెలుసు. కరెంటు, తాగు, సాగునీటి సమస్యలు. చేనేత కార్మికుల ఆత్మహత్యలు, రైతుల వలసలు, ఆకలి చావులు. అప్పులు కట్టలేక.. బోర్లు వేయలేక.. కరెంటు సరిగా రాక దారుణమైన పరిస్థితి ఉండేది. ఎలా వెళ్లాలో అర్థంకాని పరిస్థితి. కష్టపడి రాష్ట్రం తెచ్చుకున్నాం కాబట్టి బాధ్యతతో పటిష్టంగా ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ముందుకెళ్లాలని కంకణబద్ధులమై పని చేశాం' అని తెలిపారు. పది సంవత్సరాల పరిస్థితి, చరిత్ర మీ కండ్ల ముందున్నది. అన్నింటికన్నా ముందు మేం ఇచ్చిన ప్రాధాన్యం. రోడ్లు, సాగునీరు, తాగునీరు, కరెంటు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాం. మీరందరూ చూస్తున్నారు. మీ ముందే మణుగూరులో భద్రాద్రి పవర్ ఎ÷-లాంట్ వచ్చింది. ఒకప్పుడు వాస్తవానికి వీటీపీఎస్ విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్ మణుగూరులో రావాల్సింది. కానీ, సమైక్యవాదులు కుట్ర చేసి మణుగూరుకు రాకుండా విజయవాడకు తరలించారు. అందువల్ల మనం చాలా నష్టపోయాం. కనీసం చిన్నదైనా సరే ఇక్కడైనా రావాలని చెప్పి మణుగూరులో పవర్ ఎ÷-లాంట్ పెట్టుకున్నాం. ఎంతో కొంత మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దాని ద్వారా లభిస్తున్నయ్. అన్నింటిని మించింది ప్రధాన రంగం వ్యవసాయరంగం.

## ఎస్సీ వర్గీకరణ ఆలస్యంలో
# తొలి ముద్దాయి కాంగ్రెస్సే

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్13:**

ఎస్సీ వర్గీకరణపై గత ప్రభుత్వాలు ఎన్నో కమిటీలు వేసి.. సరిగ్గా పట్టించుకోలేదని బీజేపీ అధ్యక్షుడు కిషన్?రెడ్డి ఆరోపించారు. ముఖ్యంగా ఎస్సీ వర్గీకరణపై ఆలస్యం చేసింది కాంగ్రెస్? ప్రభుత్వమని దుయ్యబట్టారు. ఈ విషయంలో మొదటి ముద్దాయి కాంగ్రెస్ పార్టీ అని వ్యాఖ్యానించారు. దేశంలో ఎస్సీల వర్గీకరణ గురించి 30 సంవత్సరాలుగా పోరాటం జరుగుతోందని కిషన్?రెడ్డి పేర్కొన్నారు. దీనిపై అన్ని పార్టీలు కంటితుడుపు చర్యగా ప్రవర్తించాయని ఆరోపించారు. యూపీఏ ప్రభుత్వం కూడా తుషార్? మెహతా కమిటీ వేసి వదిలేసిందని తెలిపారు. ఆనాటి ప్రధాని మన్మోహన్? సింగ్ కమిటీ నివేదికను కూడా చదవలేదని ఆరోపించారు. మందకృష్ణ మాదిగ జులైలో ప్రధాని మోదీని కలిసి ఈ విషయం విన్నవించారని తెలిపారు. ఆగస్టులో ఎమ్మార్పీయస్ నాయకులను అమిత్? షా దిల్లీకి పిలిపించుకుని మాట్లాడారని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై గతంలో సుప్రీంకోర్టులో రెండు ధర్మాసనాలు పరస్పర విరుద్ధ తీర్పులు ఇచ్చాయని పేర్కొన్నారు. దీనిపై స్పష్టత కోసం ఏడుగురు న్యాయమూర్తులతో అక్టోబర్ 10న మరో ధర్మాసనాన్ని ఏర్పాటు చేశారని కిషన్ రెడ్డి తెలిపారు. అనేక రాజకీయ పార్టీల మద్ధతు ఉన్నా అనేక సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్? ఎస్సీ వర్గీకరణకు అనుకూలమని చెప్పింది. తెలుగు రాష్ట్రాలను పాలించిన టీడీపీ దీన్ని నాలుగు సంవత్సరాలు అమలు చేసింది. దీనిపై కంటితుడుపు చర్యనే తప్ప ఎవరూ కూడా చిత్తశుద్ధితో సమస్య పరిష్కారం కోసం ప్రయత్నాలు చేయలేదని అన్నారు. బీజేపీలో ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు అధికంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్? పార్టీలో ఎక్కువ ఎవరు ఉన్నారో చెప్పాలని డిమాండ్? చేశారు. కాంగ్రెస్ పభుత్వం చరిత్ర ఏంటని ప్రశ్నించారు. స్వాతంత్ర్యం ఏర్పాటు తర్వాత మొట్టమొదటి సారి ఒక గిరిజన మహిళను రాష్ట్రపతి చేసిన ఘనత బీజేపీ ప్రభుత్వానిదని తెలిపారు. కాంగ్రెస్? నుంచి పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం లేదన్నారు. అటల్ బిహారి వాజ్?పేయీ ప్రధానిగా ఉన్నప్పుడు మొదటిసారిగా ప్రధానిని చేసే అవకాశం వచ్చినప్పుడు ముస్లిం సామాజిక వర్గానికి చెందిన అబ్దుల్?కలాంను రాష్ట్రపతిని చేశామని చెప్పారు. బీజేపీ ఏది చెప్తే అదే చేస్తుందని.. కాంగ్రెస్? లాగా ఒకటి చెప్పి.. మరొకటి చేసే పార్టీ కాదని ఎద్దేవా చేశారు. చారిత్రాత్మక కట్టడాలు, సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడంలో ప్రధాని నరేంద్ర మోదీ తనకు తానే సాటి అని తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై శాశ్వత పరిష్కారం కోసం బేజేపీ ప్రయత్నిస్తుందని కిషన్?రెడ్డి అన్నారు. బీజేపీ పార్టీ ఏదైతే చెప్తుందో అదే చేస్తుందని.. దళిత ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి మాట తప్పిన కేసీఆర్? ప్రభుత్వం లాంటిది కాదని తెలిపారు.

## తెలంగాణలో
## ఇందిరమ్మ రాజ్యం
# రావాలి

(మొదటి పేజీ తరువాయి..)

కాంగ్రెస్ అధికారంలో ఉండగానే దౌల్తాబాద్‌లో అభివృద్ధి, సంక్షేమం జరిగిందని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం వికారాబాద్ జిల్లా దౌలతాబాద్‌లో విజయభేరి యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడాడుతూ.. డబుల్ బెడ్రూం, దళితులకు మూడెకరాలు, కాలేజీలు తెస్తామని బీఆర్ఎస్ నేతలు చెప్పారని, పదేళ్లలో ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. కానీ మళ్లీ గెలిపించాలని అడుగుతున్నారని విమర్శించారు. నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పూర్తి కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతాయని తెలిపారు. నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి చేయకుండా.. మన ప్రాంతాన్ని పాడు చేశారని ధ్వజమెత్తారు. దౌల్తాబాద్‌లో ఇక్కడ కట్టిన బడి, గుడి, తాగునీరు అన్నీ తాను తీసుకొచ్చినవేనని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. మహిళలకు ప్రతి నెలా రూ.2500 ఇస్తామన్నారు.

రైతు భరోసా ద్వారా రైతులకు, కౌలు రైతులకు ప్రతీ ఏటా ఎకరాకు రూ.15వేలు అందిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. రైతు కూలీలకు ప్రతీ ఏటా రూ.12 వేలు ఇస్తామన్నారు. పంట పండించే రైతులకు.. మద్దతు ధరకు అదనంగా మరో రూ.500 బోనస్ కింద కలిపి చెల్లిస్తామన్నారు. ఇల్లు లేని పేదలు ఇల్లు కట్టుకునేందుకు రూ.5లక్షలు అందిస్తామని చెప్పారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు. అలాగే చేయూత పథకం ద్వారా రూ.4 వేలు పెన్షన్ అందిస్తామని చెప్పారు. కాంగ్రెస్ వస్తే రైతు బంధు బంద్ చేస్తామని, కేసీఆర్ మతిలేని మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. రైతుల కష్టాలు తెలుసని, రైతుబంధు తామెందుకు బంద్ చేస్తామని ప్రశ్నించారు.

# పలువురు పోలీసు అధికారుల బదిలీ

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్13:**

రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియను కేంద్ర ఎన్నికల కమిషన్ నిశితంగా పరిశీలిస్తోంది. రాజకీయ పార్టీలకు ఎవరైనా అధికారులు అనుకూలంగా వ్యవహరిస్తున్నారే ఫిర్యాదులు రాగానే సీఈసీ స్పందిస్తోంది. దర్యాప్తు చేసిన తర్వాత ఆరోపణలు నిజమని తేలితే సదరు అధికారులపై చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే పలువురు ఐఏఎస్?, ఐపీఎస్?లను బదిలీ చేసిన ఎన్నికల కమిషన్.. పోలీసు అధికారుల బదిలీకి ఆదేశాలు జారీ చేసింది. దీంతో హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో తాజాగా మరికొంత మంది పోలీసు అధికారులు బదిలీ అయ్యారు. అధికార పార్టీ బీఆర్?ఎస్?కు పోలీస్, ఎక్సైజ్ అధికారులు అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ బీజేపీ నేత, సనత్‌నగర్ నియోజకవర్గ అభ్యర్థి మర్రి శశిధర్ రెడ్డి.. సీఈఓ వికాస్‌రాజ్‌కు కొన్ని రోజుల క్రితం ఫిర్యాదు చేశారు. అంతే కాకుండా కాంగ్రెస్, బీఎస్పీకి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థుల నుంచి సైతం ఎన్నికల సంఘానికి పలు ఫిర్యాదులు వెళ్లాయి. వాటిపై నిజానిజాలు తెలుసుకుంటున్న ఎన్నికల సంఘం.. ఆ తర్వాత చర్యలు చేపడుతోంది. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన వెంటనే 10 మంది ఐపీఎస్?లతో పాటు పలువురు ఐఏఎస్?లు బదిలీ అయ్యారు. ఆ తర్వాత కరీంనగర్ కలెక్టర్, పోలీస్ కమిషనర్ బదిలీకి సీఈసీ ఆదేశాలు జారీ చేయడంతో ఆ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి చర్యలు తీసుకున్నారు. వచ్చే ఫిర్యాదుల ఆధారంగా కేంద్రం ఎన్నికల సంఘం నిఘా పెడుతోంది. రాజకీయ పార్టీల ప్రచారం ముమ్మరమయ్యే కొద్దీ.. కొంత మంది అధికారులపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. బీఆర్?ఎస్? అభ్యర్థులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ విపక్ష నాయకులు ఫిర్యాదులు చేస్తున్నారు. రెండు నెలల క్రితం జరిగిన బదిలీల్లో పూర్తిగా అధికార పార్టీకి అనుకూలంగా ఉండే వాళ్లకే పోస్టింగ్‌లు దక్కాయని ఇతర రాజకీయ పార్టీలు ఆరోపిస్తున్నాయి. తగిన ఆధారాలు ఉన్న వాళ్లను ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బదిలీలు చేస్తున్నారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 2 రోజుల క్రితం 14 మంది సీఐలను సీపీ సందీప్ శాండిల్య బదిలీ చేశారు. బోరబండ, సైఫాబాద్ పోలీసులతో పాటు టాస్క్‌ఫోర్స్‌లో పనిచేసే పలువురు సీఐలను బదిలీ చేశారు. ఎస్?ఆర్?నగర్ సీఐగా పనిచేసిన సైదులును బదిలీల్లో భాగంగా కీలకమైన ఉత్తర మండల టాస్క్‌ఫోర్స్‌కు పంపించారు. రాజకీయ పలుకుబడితోనే మంచి పోస్టింగ్ దక్కిందనే ఆరోపణలు వచ్చాయి. ప్రస్తుతం ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు వెళ్లడంతో సైదులును సైబర్ క్రైమ్స్‌కు బదిలీ చేశారు. అచ్చంపేటలో శనివారం రాత్రి గొడవలు జరిగాయి. ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై దాడి జరిగింది. కాంగ్రెస్ కార్యకర్తలే చేశారంటూ ఆయన ఆరోపించారు. పోలీసుల సహకారంతో గువ్వల బాలరాజు డబ్బులు పంచుతుండగా అడ్డుకోవడానికి వెళ్లిన కాంగ్రెస్ కార్యకర్తలనే సీఐ అనుదీప్ కొట్టడంతో పాటు బెదిరింపులకు దిగారని పీసీసీ నాయకులుకేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ప్రచారం సందర్భంగా పక్షపాతం చూపిస్తున్నారని పలువురు పార్టీల నేతలు పోలీసులపై ఆరోపణలు చేస్తున్నారు. ఎన్నికల ప్రచారం నుంచి మొదలుకొని పలు విషయాలను పోలీసులు పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఏ మాత్రం తేడా వచ్చినా పోలీసులపై ఆరోపణలు చేస్తున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి.

# అందరి దృష్టి కామారెడ్డి పైనే..

- ఇద్దరు హేమాహేమీల పోటీతో పెరిగిన ప్రాధాన్యం
- ఉమ్మడి జిల్లాలో ప్రభావం చూపుతున్న ప్రచారం
- బిఆర్ఎస్ మోసపూరిత హామీలను నమ్మరన్న షబ్బీర్ అలీ






(నేటి ఫోకస్ న్యూస్-కామారెడ్డి,నవంబర్13)

గతంలో ఎప్పుడూ లేనంతగా కామారెడ్డికి ప్రాధాన్యం ఏర్పడింది. ఇక్కడి నుంచి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పోటీ చేయడం, ఆయనపై పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి పోటీ పడడంతో దీనికి ఎక్కడ లేని ప్రాధాన్యం ఏర్పడింది. దీంతో దేశం యావత్తూ ఇప్పుడు ఇక్కడి ఎన్నికపై చర్చ సాగుతోంది. కామారెడ్డిలో కెసిఆర్ ఎందుకు పోటీ చేస్తున్నారన్నది ఒకటయితే...ఎవరు గెలుస్తారన్న దానిపై ఆసక్తి పెరిగింది. నామినేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో ప్రధాన పార్టీలు ప్రచారంపై ఫోకస్ పెట్టారు. ఇప్పటికే కెసిఆర్, కెటిఆర్‌లు ప్రచరాం నిర్వహించారు. రోజువారీ ప్రచారం సాగుతోంది. పిసిసి చీఫ్ రేవంత్ పదిన నామినేషన్ వేయచడంతో పాటు, బిసి డిక్లరేషన్‌ను ఇక్కడి నుంచే విడుదల చేశారు. ప్రజలు కూడా ఇక్కడి ఎన్నికపై ఆసక్తిగా ఉన్నారు. ఇకపోతే ఈ కామరెడ్డి ప్రభావం ఇతర ప్రాంతాలపైనా పడనుంది. దీంతో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లో పోటాపోటీగా ప్రాచరం చేస్తున్నారు. కొందరు నాయకులు తమవంతుగాప్రచారం రోజువారీ ప్రచారంలో సాగుతున్నారు. టికెట్ వచ్చి, నామినేషన్లు వేసిన వారు చురకుగా ప్రాచరంలో దూసుకుపోతున్నారు. కామారెడ్డిలో కేసీఆర్(బీఆర్ఎస్), రేవంత్‌రెడ్డి(కాంగ్రెస్), వెంకటరమణారెడ్డి (బీజేపీ), ఎల్లారెడ్డిలో మదన్‌మోహన్‌రావు (కాంగ్రెస్), జాజాల సురేందర్(బీఆర్ఎస్), వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి(బీజేపీ), జుక్కల్ లో తోట లక్ష్మీకాంతరావు (కాంగ్రెస్),హన్మంత్‌షిండే (బీఆర్ఎస్), అరుణతార (బీజేపీ), బాన్సువాడ లో పోచారం శ్రీనివాస్‌రెడ్డి (బీఆర్ఎస్), ఏనుగు రవీందర్‌రెడ్డి (కాంగ్రెస్), యెండల లక్ష్మీనారాయణ (బీజేపీ)లతో పాటు, ఇండిపెండెంట్లు బరిలో ఉన్నారు. నామినేషన్ల ఉపసంహరణ తర్వాత ఎవరు బరిలో ఉంటారో తెలుస్తుంది. ఆయా చోట్ల ప్రధాన పార్టీల్లో అసంతృప్తిగా ఉన్న లీడర్లతో క్యాండిడేట్లు చర్చలు జరుపుతున్నారు. ఎల్లారెడ్డి టికెట్ మదన్ మోహన్‌రావుకు కేటాయించగా వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి వర్గం నారాజ్‌గా ఉంది. వీరితో మదన్ మోహన్‌రావు చర్చలు జరిపారు. కొందరు లీడర్లు, కార్యకర్తల ఇండ్లకు వెళ్లి మద్దతు ఇవ్వాలని కోరి, ప్రచారానికి వచ్చేలా చేస్తున్నారు. బీఆర్ఎస్‌అభ్యర్థి జాజాల సురేందర్ కూడా పలువురు లీడర్లతో మాట్లాడి వీరిని చురుకుగా పాల్గొనేలా చేశారు. బీజేపీ తరపున పోటీలో ఉన్న సుభాష్‌రెడ్డి కూడా పలువురిని కలిసి మద్దతు కూడగడుతున్నారు. జుక్కల్‌లో కాంగ్రెస్ టికెట్ కోసం మాజీ ఎమ్మెల్యే గంగారాం, ఎన్ఆర్ఐ తోట లక్ష్మీకాంత్ రావు ఆశించగా చివరకు అధిష్టానం లక్ష్మీకాంతారావు వైపు మొగ్గు చూపింది. గంగారం బరిలో ఉంటానని ప్రకటించిన నేపథ్యంలో లక్ష్మీకాంత్ రావు గంగారం వర్గంతో చర్చలు జరిపి మద్దతు కోరుతున్నారు. ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి బాన్సువాడ టికెట్ దక్కించుకోగా, టికెట్ ఆశించిన బంగపద్ద కాసుల బాల్ రాజు అసంతృప్తితో ఉన్నారు. ఆమరణ దీక్షకు దిగడంతో పాటు, పురుగుల మందు తాగి సూసైడ్ అటెంప్ట్ చేశారు. ఈయనతో పార్టీ సీనియర్ లీడర్లు సంప్రదింపులు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆయా నియోజకవర్గాల్లోని ప్రధాన పార్టీల అభ్యర్థులు తమ ప్రచారాన్ని మమ్మరం చేశారు. కామారెడ్డి, బాన్సువాడ, జుక్కల్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల తరపున నిర్వహించిన బహిరంగ సభల్లో కేసీఆర్ పాల్గొన్నారు. ఈ నెల15న ఆయన ఎల్లారెడ్డికి రానున్నారు. కామారెడ్డిలో నామినేషన్ వేసిన తర్వాత శుక్రవారం రేవంత్ రెడ్డి బహిరంగ సభ నిర్వహించారు. ఆయన తరఫున ఆ పార్టీ లీడర్లు గ్రామాల్లో ప్రచారం చేయనున్నారు. ఎల్లారెడ్డిలో ఇప్పటికే ఆ పార్టీ అభ్యర్థి మదన్ మోహన్‌రావు గ్రామాల్లో ప్రచారం చేస్తున్నారు. జుక్కల్‌లో తోట లక్ష్మీకాంతారావు తన ప్రచారాన్ని స్పీడప్? చేశారు. బాన్సువాడలో ఏనుగు రవీందర్?రెడ్డి ఆయా మండలాల్లోని కాంగ్రెస్ లీడర్లు, కార్యకర్తలతో మీటింగ్‌లు నిర్వహించి మద్దతు కోరారు. కామారెడ్డిలో బీజేపీ అభ్యర్థి వెంకట రమణారెడ్డి కొన్ని నెలలుగా గ్రామాల్లో తిరుగుతున్నారు. ఇటీవల కిషన్‌రెడ్డి ఇక్కడికి వచ్చి కార్యకర్తల్లో జోష్‌నింపారు. జుక్కల్‌లో అరుణతార చాలా రోజులుగా నుంచి గ్రామాల్లో ప్రచారం చేస్తున్నారు. ఎల్లారెడ్డి టికెట్ దక్కించు కున్న వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి ప్రచారాన్ని షురూ చేశారు. బాన్సువాడలో యెండల లక్ష్మీనారాయణ మండలాలు, గ్రామాల వారిగా లీడర్లు, కార్యకర్తలతో మీటింగ్‌లు ఏర్పాటు చేశారు. క్షేత్ర స్థాయిలో ప్రచారానికి సిద్ధమయ్యారు. మొత్తంగా కెసిఆర్, రేవంత్‌లు పోటీలో ఉండడంతో ఉమ్మడి జిల్లాలో ప్రచార హోరు పెరిగింది. దీని ప్రభావం కూడా ఆయా నియోజకవర్గాలపై పడనుంది. ఇకపోతే కామారెడ్డిలో రేవంత్ రాకతో షబ్బీర్ అలీ నిజామాబాద్ అర్బన్‌కు మారారు. ఆయనకూడా ప్రశ్నలు సంధిస్తూ ముందుకు సాగుతున్నారు. ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తానని సీఎం కేసీఆర్ మోసం చేశారని అభ్యర్థి షబ్బీర్ అలీ విమర్శించారు. గతంలో కాంగ్రెస్ గవర్నమెంట్ ఇచ్చిన 4 శాతం రిజర్వేషన్‌తో ఇప్పుడిప్పుడే డాక్టర్లు, ఇంజినీర్లుగా ముస్లిం యువకులు బయటకు వస్తున్నారన్నారు. ఆ రిజర్వేషన్‌లోనూ ఒక శాతం కోతపెట్టి బీఆర్ఎస్ సర్కారు అన్యాయం చేస్తోందన్నారు. మైనార్టీబంధులో 30 శాతం కమిషన్ తీసుకుంటున్న మంత్రి కేటీఆర్‌కు ముస్లిం డిక్లరేషన్‌పై మాట్లాడే హక్కు లేదన్నారు.తమ హయాంలో రేషన్ దుకాణాల్లో తొమ్మిది రకాల వంట సామాన్లు ఇచ్చేవాళ్లమని, ఇప్పుడు బియ్యం తప్ప ఏమీ ఇవ్వడం లేదన్నారు. ఈ సారి కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని, ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. నిరుద్యోగ యువత ఇంటింటికి వెళ్లి అధికార పార్టీ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. డబ్బుతో గెలువాలనుకుంటున్న లీడర్లకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.



## కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ రాష్ట్ర నాయకుడు సుదగాని హరిశంకర్ గౌడ్

(నేటి ఫోకస్ న్యూస్-యాదాద్రి భువనగిరి,నవంబర్13)

బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉన్నాయి. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి వెల్లువలా వలసలు కొనసాగుతున్నాయి. తాజాగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు సుదగాని హరిశంకర్ గౌడ్, యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ పల్లెపాటి సత్యనారాయణ తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీ ఒంటెద్దు పోకడ వల్లే ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరామన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు.

## మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డికి
# కార్మిక సంఘాలు మద్దతు

(నేటి ఫోకస్ న్యూస్-సూర్యాపేట,నవంబర్13)



సూర్యాపేట బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డికి మద్దతుగా కార్మిక సంఘాలు ఏకమవుతున్నాయి. తాజాగా సూర్యాపేట మున్సిపాలిటీలోని దిగుమతి హామాలీ సంఘానికి చెందిన 500 కుటుంబాలు ఏకగ్రీవంగా తమ మద్దతును ప్రకటించారు. 2014 కు ముందు సరైన ఉపాధి లేక పస్తులు ఉన్న తమకు జగదీష్ రెడ్డి వచ్చాకే, చేతినిండా పని, పొట్ట నిండా తిండి దొరుకుతుందని హామాలీ సంఘం నేత రాజు, సైదులు, భూపాల్ తెలిపారు. మంత్రి జగదీష్ రెడ్డి సూర్యాపేటలో వేలకోట్లతో చేస్తున్న అభివృద్ధి, అదుపులో ఉంచిన శాంతి భద్రతల కారణంగా, వెల్లువలా వచ్చిన వ్యాపార సంస్థలతో తమకు చేతినిండా ఉపాధి లభిస్తుందని అన్నారు. సమాజంలో గౌరవంగా బతుకుతున్నామని తెలిపారు. తమ బతుకులను బాగు చేసిన జగదీష్ రెడ్డికే మారోసారి మా మద్దతు అన్నారు. మంత్రి గెలుపు కోసం ఇంటికొకరం చొప్పున స్వచ్ఛందంగా ప్రచారం నిర్వహించి, మంత్రి హ్యాట్రిక్ విజయంలో భాగస్వామ్యం అవుతామని తెలిపారు. మంత్రి జగదీష్ రెడ్డిని తమ భవనానికి ఆహ్వానించిన హమాలీలు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ నాకు మద్దతు తెలిపిన హమాలీ సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి, భవిష్యత్తులో హమాలీ సంఘం భవన విస్తరణకు, కార్మిక చట్టాల ప్రకారం ప్రభుత్వం తరపున వారికి వర్తించే అన్ని సదుపాయాలు కూడా వర్తింప చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, బీఆర్టీయూ జిల్లా నాయకులు గురూజీ, కార్మిక సంఘం నాయకులు బొమ్మిడి లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు సవరల సత్యనారాయణ, పెద్దగట్టు చైర్మన్ కోడి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లిలోని బజారఘాట్
# ఏరియాలో ఘోర అగ్నిప్రమాదం

- ఈ ప్రమాదంలో 9 మంది దుర్మరణం
- మరో 8 మంది తీవ్రంగా గాయపడ్డారు
- చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలింపు



(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్, నవంబర్13)

నాంపల్లిలోని బజారఘాట్ ఏరియాలో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సోమవారం ఉదయం 9.30 గంటలకు ఓ అపార్టుమెంటు గ్రౌండ్ ఫ్లోర్‌లో ఒక్కసారిగా చెలరేగిన మంటలు ఐదు అంతస్తులకు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో తొమ్మిది దుర్మరణం పాలయ్యారు. వారిలో కొందరు ఊపిరాడక ప్రాణాలు కోల్పోగా.. మరికొందరు సజీవ దహన మయ్యారు. మృతుల్లో నలుగురు మహిళలు, ఒక నాలుగు రోజుల పసికందు ఉన్నారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో మరో 8 మంది తీవ్రంగా గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అపార్టుమెంటు ముందు పార్క్ చేసి ఉన్న ఒక కారు, ఆరు ద్విచక్రవాహనాలు కూడా ఈ ప్రమాదంలో దగ్ధమయ్యాయి. ప్రమాదం జరగగానే స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. ఫైర్ సిబ్బంది నాలుగు ఫైరింజన్‌ల సాయంతో మంటలను ఆర్పేశారు. అపార్టుమెంటులో చిక్కుకున్న 21 మందిని రెస్క్యూ సిబ్బంది సురక్షితంగా బయటికి తీసుకొచ్చారు. అపార్టుమెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఓ గ్యారేజీ ఉన్నదని, ఆ గ్యారేజీలో కారును రిపేర్ చేస్తుండగా మంటలు చెలరేగాయని మధ్యమండల డీసీపీ వేంకటేశ్వర్‌రావు తెలిపారు. గ్యారేజీ సమీపంలో డీజిల్, కెమికల్ డ్రమ్ములకు మంటలు అంటుకుని అపార్టుమెంటు పైఅంతస్థులకు వ్యాపించాయని చెప్పారు. అపార్టుమెంటు మూడు, నాలుగో ఫ్లోర్‌లలో అద్దెకు ఉండే కుటుంబాలు మంటల్లో చిక్కుకున్నాయన్నారు. కాగా, అపార్టుమెంటు ఓనర్ రమేశ్ జైశ్వాల్‌కు కెమికల్ కంపెనీలు ఉన్నాయి. ఈ క్రమంలో అపార్టుమెంటు సెల్లార్‌లో అతను 130 డ్రమ్ముల కెమికల్‌ను నిలువచేశారు. ప్లాస్టిక్ తయారీకి వినియోగించే ఈ కెమికల్ డ్రమ్ముల్లో 30 డ్రమ్ములకు మంటలు అంటుకుని పెద్ద ఎత్తున చెలరేగాయి. ఆలోపే ఘటనా ప్రాంతానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పుతూనే కాలిపోకుండా ఉన్న మిగతా డ్రమ్ములను బయటకు తీసుకొచ్చారు.కాగా, ప్రమాదం అనంతరం ఆపార్టుమెంటు ఓనర్ రమేశ్ జైశ్వాల్ పరారయ్యాడు. పరారీలో ఉన్న అతని కోసం పోలీసులు గాలిస్తున్నారు.



## కాంగ్రెస్ శ్రేణులు అందరూ కలిసి కష్టపడి పని చేయాలి : పొంగులేటి శ్రీనివాసరెడ్డి

(నేటి ఫోకస్ న్యూస్-ఖమ్మం,నవంబర్13)

ఖమ్మం ఎస్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఖమ్మం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 30 న జరగబోయే ఎన్నికల్లో ఖమ్మం నుంచి తుమ్మల నాగేశ్వరరావు, పాలేరు నుంచి తాను, కొత్తగూడెం నుంచి కూనంనేని సాంబశివరావు పోటీలో ఉన్నామని తెలిపారు. కాంగ్రెస్ శ్రేణులు అందరూ కలిసి కష్టపడి పని చేస్తేనే విజయం మనది అవుతుందన్నారు. కనిపించని శక్తి కాంగ్రెస్ కార్యకర్తలని.. ఆ శక్తితోనే అనుకున్న ఫలితాలు మనవి అవుతాయన్నారు. ఖమ్మంలో తుమ్మల నాగేశ్వరరావు గెలుపు నల్లేరుపై నడకేనని పొంగులేటి తెలిపారు. ఈ ఎన్నికల్లో 78 సీట్లు కాంగ్రెస్‌వేనన్నారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేయనున్నారని పొంగులేటి జోస్యం చెప్పారు. తుమ్మల నాగేశ్వరరావును కార్యకర్తలు కష్టపడి గెలుపించుకోవాలన్నారు. ఖమ్మంలో డబ్బును నమ్ముకొని గెలుస్తానాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కలలు కంటున్నారన్నారు. డబ్బు గెలుస్తుందా? కార్యకర్తలను నమ్ముకున్న తుమ్మల నాగేశ్వరరావు గెలుస్తారా ..? అనేది తేలాల్సి ఉందన్నారు. డబ్బు మదంతో కేసీఆర్ విర్రవీగుతున్నారని.. ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పొంగులేటి తెలిపారు.

## అగ్నిప్రమాద మృతుల కుటుంబాలకు సీఎం కేసీఆర్ ప్రగాఢ సానుభూతి



(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్, నవంబర్13)

నాంపల్లిలోని బజార్‌ఘాట్ ఏరియాలో ఉదయం చోటుచేసుకున్న అగ్నిప్రమాదం గురించి తెలియగానే సీఎం కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బాధితులకు దగ్గరుండి సహాయ సహకారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం సంబంధిత అధికారులకు సూచించారు. సహాయ చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చారు. గవర్నర్ తమిళిసై సైతం నాంపల్లి అగ్నిప్రమాద ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం 9.30 గంటలకు నాంపల్లిలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో 9 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో నలుగురు మహిళలు, ఒక పసిబిడ్డ ఉన్నారు. మరో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడి ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

## అగ్ని ప్రమాదాలకు నిలయంగా మారిన హైదరాబాద్

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్13):



నాంపల్లి బజార్ ఘాట్‌లో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాద్ అగ్ని ప్రమాదాలకు నిలయంగా మారిపోయిందన్నారు. వరుస అగ్ని ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం నివారణ చర్యలు చేపట్టడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ రోజు ఒక అపార్ట్‌మెంటులో జరిగిన అగ్ని ప్రమాదంలో 9 మంది మృతి చెందడం అత్యంత బాధాకరమైన విషయమన్నారు. అపార్ట్‌మెంటు సెల్లార్‌లో కారు మరమ్మతులు ఏంటని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెసిడెన్షియల్ ఏరియాలో కెమికల్ డ్రమ్ములు ఎలా నిలువ చేశారని ప్రశ్నించారు. ఈ విషయంలో సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. మృతులకు ప్రగాఢ సంతాపం. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని రేవంత్ కోరారు.

## ఎన్నికల వేళ ఐటీ దాడులు కలకలం

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్, నవంబర్13):

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ ఐటీ దాడులు కలకలం సృష్టిస్తున్నాయి. ఇటీవల పలువురు నాయకుల ఇళ్లల్లో సోదాలు జరిగిన విషయం తెలిసిందే. తాజాగా సోమవారం నుంచి నగంలోని పలుచోట్ల దాడులు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నారు. దాదాపు 15 చోట్ల ఐటీ సోదాలు జరుగుతున్నాయి. ఇందులో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి బంధువుల ఇంట్లోనూ సోదాలు నిర్వహిస్తున్నారు. అయితే, ఐటీ అధికారులు ఈ సారి ఎక్కువగా ఫార్మా కంపెనీలే లక్ష్యంగా దాడులు జరుపుతున్నట్లు సమాచారం. ఆర్‌సీపురంలోని నాగులపల్లి, అమీన్‌పూర్‌లోని పటేల్‌గూడలో సోదాలు చేస్తున్నారు. అలాగే గచ్చిబౌలిలోని హైహోం భుజాలో తనిఖీలు సాగుతున్నాయి. ఫార్మా కంపెనీ డైరెక్టర్లు, బ్యాంకు వివరాలు, ఆర్థిక లావాదేవీలపై అధికారులు ఆరా తీస్తున్నారు. ఇటీవల కాంగ్రెస్ నేతలు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, జానారెడ్డి, పారిజాత నరసింహారెడ్డి, కేఎల్ఆర్ నివాసాలపై దాడులు జరిగిన విషయం తెలిసిందే. తాజాగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి బంధువుల ఇండ్లలోనూ తనిఖీలు జరుగడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

## భారతీయ జనతాపార్టీకి తుల ఉమ రాజీనామా

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్, నవంబర్13):

భారతీయ జనతాపార్టీకి తుల ఉమ రాజీనామా చేశారు. వేములవాడ అసెంబ్లీ టికెట్ ఇచ్చినట్టే ఇచ్చి చివరి నిమిషంలో వెనక్కి తీసుకోవడంపై ఆమె మనస్థాపం చెందారు. ఈ మేరకు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి తన రాజీనామా లేఖను పంపారు. బీజేపీలో చేరినప్పటి నుంచి పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తనవంతు కృషి చేశానని, పార్టీకి చేసిన సేవలకు గుర్తింపుగా తనకు వేములవాడ అసెంబ్లీ టికెట్ ఇచ్చారని, అయితే ఆఖరి నిమిషంలో వేరేవాళ్లకి బీఫామ్ ఇచ్చి తనను అవమానించారిన తుల ఉమ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. దీన్ని తన ఒక్కదానికి జరిగిన అవమానం కాదని, తన గొల్ల కురుమ జాతికి జరిగిన అవమానంగా భావిస్తున్నానని ఉమ తెలిపింది. బీసీ నాయకురాలికి టికెట్ ప్రకటించి బీఫామ్ ఇవ్వని మీరు.. బీసీ నినాదంతో ముందుకు పోతామనం విడ్డూరంగా ఉందని లేఖలో ఎద్దేవా చేశారు. మహిళా సాధికారత గురించి మాట్లాడే మీరు బీసీ మహిళనైన తనను అవమానించడం బాధి కలిగించిందని పేర్కొన్నారు. కాగా, తన వెంట నడిచే ప్రజలు, కార్యకర్తలతో చర్చించి తదుపరి కార్యాచరణ ప్రకటిస్తానని తుల ఉమ తెలిపారు.

## 9మంది మృతి చెందడం అత్యంత బాధాకరం: భట్టి

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్13)



నాంపల్లి బజార్‌ఘాట్ అగ్నిప్రమాదంపై సీఎల్పీ నేత భట్టి విక్రమార్క వ్యక్తం చేశారు. నాంపల్లి బజార్ ఘాట్ అపార్ట్‌మెంట్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో 9 మంది మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలియజేశారు. అగ్ని ప్రమాదంలో గాయపడిన వారికి యుద్ధ ప్రాతిపదికన మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అలాగే నాంపల్లి అగ్నిప్రమాద ఘటనను సందర్శించడానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఫిరోజ్ ఖాన్‌ను ఎంఐఎం (ఓఎట) కార్యకర్తలు అడ్డుకోవడాన్ని భట్టి విక్రమార్క తీవ్రంగా ఖండించారు.

## బీఆర్ఎస్ నేతలు మన ఇళ్లల్లోకి వస్తే తిరగబడండి.. తరిమి కొట్టండి : సీతక్క

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్13): ములుగు కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. "నన్ను ఓడించేందుకు రూ.200 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ములుగులో పోటీ చేస్తోంది నాగజ్యోతి కాదు.. కేసీఆర్, కేటీఆర్. దొంగ నోట్లు కూడా పంచుతున్నారని, గ్రామా ల్లో మద్యం ఏరులై పారుతోందన్నారు. 'సీతక్క మంత్రి అవుతుందంట' అంటూ హేళన చేస్తున్నా రని, బడుగు బలహీనవర్గాలు మంత్రులు కావద్దా?, ఇంకా దొరల చేతిలో బందీలుగా బతుకు దామా, దొరల తెలంగాణ కావాలా? ప్రజల వద్దకే పాలన అందించే కాంగ్రెస్ పార్టీ కావాలో ప్రజ లే తేల్చుకోవాలి. మనకు ఇల్లు, పోడు భూములకు పట్టాలు, మన పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వని బీఆ ర్ఎస్ నేతలు మన ఇళ్లల్లోకి వస్తే తిరగబడండి.. తరిమి కొట్టండి." అని సీతక్క పిలుపునిచ్చారు.

## అగ్నిప్రమాద మృతుల కుటుంబాలకు సీఎం కేసీఆర్ ప్రగాఢ సానుభూతి

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్13: నాంపల్లిలోని బజార్‌ఘాట్ ఏరియాలో ఉదయం చోటుచేసుకున్న అగ్నిప్రమాదం గురించి తెలియగానే సీఎం కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బాధితులకు దగ్గరుండి సహాయ సహకారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం సంబంధిత అధికారులకు సూచించారు. సహాయ చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చారు. గవర్నర్ తమిళిసై సైతం నాంపల్లి అగ్నిప్రమాద ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం 9.30 గంటలకు నాంపల్లిలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో 9 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో నలుగురు మహిళలు, ఒక పసిబిడ్డ ఉన్నారు. మరో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడి ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

ఫోకస్ న్యూస్
మంగళవారం, 14 నవంబర్, 2023

# విజయ్ దేవరకొండ ఇంట్లో దీపావళి వేడుకలు

## తళుక్కున మెరిసిన రష్మిక మందాన..





చిత్రసీమలో కొన్ని కాంబినేషన్స్‌కు పునరావృత దోషం ఉండదు. ఎన్నిసార్లు చూసినా చూడముచ్చటగా అనిపిస్తాయి. అలాంటి వారిలో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జోడీ ఒకటి. 'గీత గోవిందం' సినిమాలో తొలిసారి వీరిద్దరూ కలిసి నటించారు. ఈ సినిమాతో ఈ పెయిర్ ఈ జంట ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. ఇక ఈ సినిమా ఇచ్చిన ఎఫెక్ట్‌తో వీరిద్దరూ మళ్లీ కలిసి డియర్ కామ్రేడ్ సినిమా చేశారు. అయితే ఈ సినిమా కమర్షియల్‌గా సక్సెస్ కాలేకపోయినా.. వీళ్ల కెమెస్ట్రీకి మంచి మార్కులే పడ్డాయి. అయితే అన్‌స్క్రీన్‌లో ఎంత సరదాగా ఉంటారో ఆఫ్ స్క్రీన్‌లోనూ వీళ్లు చాలా సరదాగా జోకులు వేసుకుంటూ ఉంటారు. అయితే గతకొంత కాలంగా వీళ్లిద్దరూ ప్రేమలో ఉన్నారని, త్వరలో పెళ్ళి కూడా చేసుకుంటారని సోషల్ మీడియాలో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. దీనికి తోడు వీరిద్దరూ కలిసి ఒకే లోకేషన్‌లో దిగిన ఫోటోలను వేర్వేరుగా ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తూ ఆ వార్తలకు మరింత బలం చేకూర్చుతున్నారు. అయితే రీసెంట్‌గా ఈ వార్తలలో ఎలాంటి నిజాలు లేవన్నట్లు రష్మిక ప్రకటించారు. ఇదిలా ఉంటే.. తాజాగా విజయ్ దేవరకొండ తన ఇంట్లో దీపావళి వేడుకలు జరుపుకోగా.. ఈ వేడుకలకు రష్మిక వచ్చినట్లు తెలుస్తుంది. ఎందుకంటే.. విజయ్ ఫ్యామిలీ ఉన్న ఇంటి లోకేషన్‌కు.. రష్మిక ఉన్న లోకేషన్ మ్యాచ్ అవుతుంది.

## తండ్రి కాబోతున్న హీరో నిఖిల్..



టాలీవుడ్ హీరో నిఖిల్ సిద్దార్థ అభిమానులకు గుడ్ న్యూస్. నిఖిల్ త్వరలో తండ్రి కాబోతున్నాడు. నిఖిల్ భార్య గర్భవతి అంటూ సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇటీవల ఓ వేడుకలో పాల్గొన్న నిఖిల్ భార్య డాక్టర్ పల్లవి బేబీ బంప్‌తో కనిపించిన్నట్లు తెలుస్తుంది. ఈ క్రమంలోనే పల్లవి గర్భవతి అంటూ వార్తలు వస్తున్నాయి. అయితే ఈ విషయంపై నిఖిల్ మాత్రం ఇంకా ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఇక 2020లో డాక్టర్ పల్లవిని నిఖిల్ ప్రేమ వివాహం చేసుకున్నాడు. 2020 కోవిడ్ టైంలో వీరి పెళ్లి కాగా.. కరోనా నిబంధనలను పాటిస్తూ పెళ్లి చేసుకున్నారు. నిఖిల్ ప్రస్తుతం 'కార్తికేయ 2' సినిమా ఇచ్చిన జోష్‌తో మరో పాన్ ఇండియా చిత్రం స్వయంభు చేస్తున్నాడు. ఈ సినిమాకు భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తుండగా.. మలయాళ భామ సంయుక్తా మీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇక హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో రానున్న ఈ సినిమాలో నిఖిల్? ఓ యోధుడి? పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదల చేసిన ఫస్ట్ లుక్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# సలార్, కేజీఎఫ్‌కు లింకు

## ట్రైలర్ టైంకి.. కేజీఎఫ్-2 క్లైమాక్స్‌కి సంబంధమంటూ సోషల్ మీడియాలో చక్కర్లు

'సలార్'పై రోజురోజుకి అంచనాలు పెరిగిపోతున్నాయి. డిసెంబర్ 22 కోసం ఎదురుచూస్తున్న అభిమానుల అంచనాల ని మరింతగా పెంచేస్తూ.. ఈ చిత్రంపై ఇప్పుడు ఓ బిగ్గెస్ట్ రూమర్ వినిపిస్తుంది. సలార్, క్రేజీఎఫ్‌కి లింక్ వుందని ఇప్పటి కే కథనాలు వచ్చాయి. టీజర్‌లో కూడా కొన్ని పోలికలు కనిపించాయి. దర్శకుడు ప్రశాంత్ నీల్ కేజీఎఫ్ యూనివర్స్ తో ముడిపెడుతూ సలార్ కథని రాసుకున్నారని వినిపించింది. అయితే ఈ రూమర్స్‌ను నిజం చేస్తూ.. ఇక సాలిడ్ న్యూస్ బయటకు వచ్చింది. దీపావళి కానుకగా ఈ సినిమా ట్రైలర్ అప్‌డేట్‌ను మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. సలార్ ట్రైలర్‌ను డిసెంబర్ 01 రాత్రి 7 గంటల 19 నిమిషాలకు విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. అయితే ఈ ట్రైలర్ టైంకి.. కేజీఎఫ్-2 క్లైమాక్స్‌కి ఓ సంబంధం ఉందని సోషల్ మీడియాలో ఒక విషయం వైరల్‌గా మారింది. కేజీఎఫ్ 2 క్లైమాక్స్‌లో రాఖీబాయ్ తన వద్ద ఉన్న బంగారంతో సముద్రంలో ఓ పెద్ద షిప్‌పై వెళ్తుంటాడు. కాగా ఆ షిప్ స్టీరింగ్ ఏరియాలో వివిధ టైమ్‌లైన్స్‌కు సంబంధించిన నాలుగు గడియారాలు అంటాయి. అందులో ఒక గడియారంలో టైమ్ సరిగ్గా 7:19 నిమిషాలని ఉంటుంది. అయితే సలార్ ట్రైలర్ టైం కూడా 7 గంటల 19 నిమిషాలకు విడుదల మేకర్స్ చేప్పడంతో సలార్‌కు, రాఖీ భాయ్‌కి మధ్య ఖచ్చితంగా ఏదో సంబంధం ఉందని ప్రభాస్ ఫ్యాన్స్ చర్చించుకుంటున్నారు. కాగా దీనిపై క్లారిటీ రావాలంటే మూవీ వచ్చేవరకు వెయిట్ చేయాల్సిందే.



# నాకు, కత్రినకు ఈ దీపావళి చాలా స్పెషల్



బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్, కత్రినా కైఫ్ జంటగా పలు చిత్రాల్లో నటించి, ఇండియన్ సిల్వర్ స్క్రీన్‌పై మోస్ట్ సక్సెస్‌ఫుల్ జోడీగా పేరుని సంపాదించుకున్నారు. అయితే వీరిద్దరూ కలిసి నటించిన సినిమా ఏదీ కూడా దీపావళికి ఇప్పటి వరకు రిలీజ్ కాలేదు. తొలిసారి ఈ జోడీ నటించిన 'టైగర్ 3' దీపావళికి సందడి చేయనుంది. దీంతో ఈ సినిమాపై మరింత ఆసక్తి నెలకొంది. దీపావళికి ఈ సినిమా విడుదల కాబోతోన్న నేపథ్యాన్ని పురస్కరించుకుని సల్మాన్ ఖాన్ మాట్లాడుతూ.. దీపావళి పండుగకి సినిమా రిలీజ్ కావటం అనేది ఎంతో ప్రత్యేకమైనది. ఎందుకంటే ఆరోజుల్లో విడుదలయ్యే చిత్రాలను ప్రేక్షకుల ఆస్వాదించటానికి ఎక్కువగా ఇష్టపడతారు. అలా దీపావళి రోజున విడుదలైన నా చిత్రాలు తీపి గుర్తులుగా మిగిలిపోయాయి. అయితే నాకు, కత్రినాకు ఈ దీపావళి పండుగ మరెంతో ప్రత్యేకం. ఎందుకంటే ఇప్పటి వరకు మేం కలిసి నటించిన ఏ సినిమా కూడా దీపావళికి రిలీజ్ కాలేదు. తొలిసారి 'టైగర్ 3' రిలీజ్ కానుంది. కాబట్టి మేం ఎంతో ఆనందంతో, ఆసక్తికరంగానూ ఎదురు చూస్తున్నాం. దీపావళి అంటే వ్యక్తులే కాదు, కుటుంబాలు కూడా ఒక చోటికి చేరుతాయి. నాకు కావాల్సిన వారితో దీపావళి పండుగను సెలబ్రేట్ చేసుకోవటానికి నేను ఇష్టపడతాను. అలాగే నా కుటుంబ సభ్యులందరితో కలిసి 'టైగర్ 3' సినిమాను చూస్తాను. అందరూ ఈ సినిమాను బిగ్ స్క్రీన్‌పై చూసి అద్భుతమైన ఎక్స్‌పీరియెన్స్‌ని పొందుతారని భావిస్తున్నానని అన్నారు.